LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM    Visit Internet Edition @ www.zaminryot.com "e-mail : editor@zaminryot.com"

# జమీన్ రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు   సంపుటి : 72   సంచిక : 23   8.6.2001   శుక్రవారం   12 పేజీలు   విడిప్రతి : రూ.2.00లు   జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

D.R. UTTHAMA DAYS INN

మీ వేసవి సెలవులకు
ఉత్తమ నెలవు డి.ఆర్. ఉత్తమ

నెల్లూరుకు గర్వకారణంగా విరాజిల్లుతున్న డి.ఆర్. ఉత్తమ అందిస్తోంది
అద్భుతమైన, ఆకర్షణీయమైన ప్యాకేజి విడిది!

- మూడు రాత్రులు + నాలుగు రోజులకు కలిపి - రూ.2,500 + టాక్స్
- ఐదు రాత్రులు + ఆరు రోజులకు కలిపి - రూ.3,750 + టాక్స్

ఇద్దరికి బఫెట్ లంచ్, బ్రేక్‌ఫాస్ట్ ఉచితం! మరెన్నో ఎన్నెన్నో రాయితీలు!!

Ph : 317777 - 10 Lines; Cell : 98481 70080; 98490 04565

# ప్రజలంటే పరిహాసమా?

పనిచేయడం కంటే, చేసినట్లు కన్పించడం చంద్రబాబు నమ్మే పరిపాలనా సిద్ధాంతం. దాని ఆచరణకు ప్రత్యక్ష నిరూపణ - జన్మభూమి కార్యక్రమం. మొదట దాని పేరు - ప్రజల వద్దకు పాలన; ఆ తర్వాత శ్రమదానంగా నామాంతరం చెందింది; చివరకు జన్మభూమిగా స్థిరపడింది. పేరు ఏదైనా లక్ష్యం - పరిపాలనలో ప్రజల భాగస్వామ్యం పెంచడం మాత్రమే. ఎవరైనా స్వాగతించవల్సిన లక్ష్యం అది. అందువల్లనే ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కూడా జన్మభూమి కార్యక్రమాల పట్ల విపరీతమైన మమకారం చూపించారు. ప్రతి గ్రామంలో ఏదో ఒక కార్యక్రమం చేపట్ట డానికి ముందుకు వచ్చారు. ఎందరో విదేశీ ప్రవాసాంధ్రులు కూడా ఉత్సాహం చూపించారు. ఈ పథకం ప్రచారం కోసం రాష్ట్ర ప్రభుత్వం కొన్ని వందల కోట్ల రూపాయలు వ్యయం చేసింది. పత్రికల్లో ప్రకటనలు, ప్రతి గ్రామంలో బోర్డులు; పట్టణాలు, నగరాలలో ఖరీదైన హోర్డింగులతో హోరెత్తించింది. మూడేసి నెలలకొకసారి వారం రోజులపాటు యావత్తు ప్రభుత్వ యంత్రాంగాన్ని జన్మభూమి కార్యక్రమాలకు తరలించింది. ఆ వారం రోజులపాటు ముఖ్యమంత్రి నుంచి

> **జన్మభూమిలో ముఖ్య మంత్రి ప్రవర్తన ఎగతాళిప్రాయంగావుంది.**

తాలూకాఫీసు ఒంట్రోతు వరకు ఎవరు కూడా కార్యాలయాలలో కన్పడరు. ప్రతి ప్రభుత్వ విభాగం తప్పని సరిగా ఇందులో పాలు పంచుకోవల్సిందే. అధికారుల రవాణా ఖర్చులు, పెట్రోలు బిల్లుల మీద ఎన్ని కోట్ల రూపాయలు దుబారా అయి వుంటాయో లెక్కించడం కష్టం.

ఇంత వ్యయం, ఇంత శ్రమ పడిన తర్వాత ఈ పథకం ద్వారా సాధించినదేమిటి అని ప్రశ్నించుకుంటే చాలా విచారం కల్గుతున్నది. ఈ వారంలో జరిగిన పదిహేనవ జన్మభూమి చూసిన తర్వాత మరీ శోకం కల్గుతున్నది. దీని పట్ల నాలుగేళ్ల క్రితం ప్రజలలో కన్పించిన స్పందన, స్వగ్రామాల అభివృద్ధిపట్ల ఆసక్తి, సామాజిక పరివర్తనా స్ఫూర్తి ఇప్పుడు కాగడా పెట్టి గాలించినా కన్పించడం లేదు. కేవలం మొక్కుబడి తంతుగా, సర్కారు లాంఛనంగా జరిగిపోయింది ఈ జన్మభూమి. మామూలుగా పోస్ట్‌మాన్ ఇంటికి తెచ్చి ఇచ్చే వృద్ధాప్య ఫించన్లను సభలు పెట్టి మంత్రులు, కలెక్టర్లు పంచిపెట్టడం తప్ప ఈ వారంలో చేసింది ఏదీ లేదు. ముఖ్యమంత్రి పాల్గొన్న సభల తంతుకూడా అంతే. ఎక్కడికి వెళ్లినా నోరు వాయి లేని పసి పిల్లలను వేదిక మీదకు పిల్చి, బడికి ఎందుకు వెళ్లడం

కొరవ 12వ పేజీలో

# కోర్టు పప్పులిక వుడకవు

హైకోర్టు ద్వారా పంచాయతీ ఎన్నికల వాయిదాకు ముఖ్యమంత్రి చేసిన ప్రయత్నం దాదాపు విఫలమైనట్లే లెక్క. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం జూలై 31తేది లోపల ఎన్నికలు పూర్తి చేయాలంటే మరొక వారం పది రోజుల లోపల ఎన్నికల ప్రకటన చేయక తప్పదు. గతంలో హై కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం వెనుకబడిన తరగతుల వారి రిజర్వేషన్ల ప్రక్రియ కూడా రేపు 15తేది లోపల జరిగిపోవాలి.

న్యాయపరమైన వివాదాలు సృష్టించి ఎన్నికలను వాయిదా వేయించడానికి హైకోర్టులో ఒకటికి నాలుగు కేసులు దాఖలు చేయించాడు చంద్రబాబు. నేరుగా ఆయన పేరు, ప్రస్తావన లేకున్నప్పటికీ వాటి వెనుక ఆయన ప్రమేయం వుందన్న సంగతి లోకానికంతటికీ తెల్సు. ఆ కేసులపై మొన్న 6తేది విచారణ జరగాల్సి వుండింది. అయితే హైకోర్టు న్యాయమూర్తులు వీటిలో పలు రాజ్యాంగ ప్రశ్నలు ఇమిడి వున్నందువల్ల వీటిని హైకోర్టు ఫుల్ బెంచ్ విచారణ జరపడం వుచితమని భావించి 12తేదికి వాయిదా వేశారు. అంటే ఫుల్ బెంచ్ విచారణ జరిపే సమయానికి బిసి రిజర్వేషన్ల గడువు ముగిసి పోతుంది. ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. కోర్టు ద్వారా తన అభిమతం నెరవేర్చుకోవడానికి ముఖ్యమంత్రి పడిన తాపత్రయం వృధా అయిపోయింది. అసాధారణ పరిస్థితులలో హైకోర్టు ఫుల్ బెంచ్ రేపు 12తేది స్టే మంజూరు చేస్తే తప్ప ఎన్నికలు జరిగి పోవడం ఖాయం. *

VRIAS

V.R. INSTITUTE OF ADVANCED STUDIES
(Affiliated to Sri Venkateswara University, Tirupati - 517 502)
A.C. Subbareddy Building (V.R. Law College), Nellore.

V.R. College, Nellore, imparting quality education for the past 120 years now offering the following courses for the academic year 2001 - 2002.

B.Sc., : 1. Mathematics, Physics, Computer Science.
2. Mathematics, Statistics, Computer Science.
3. Micro-biology, Bio-chemistry, Chemistry.
4. Bio-chemistry, Chemistry, Zoology.

B.Com., : Computer Applications

- Experienced faculty.
- Well equipped Science Laboratory.
- State-of-the-Art Computer Laboratory.






92% results in 1999 - 2000 with 31 distinctions out of 80 intake.

Raji - Raji Ads

# సణుగుడు

*** పసిపిల్లలతో ప్రిన్సిపల్ కామక్రీడ - శీలానికి వెలకట్టిన పోలీసు దొర !**

గత జన్మలో ఏదో పాపం చేసి వుండాలి నేను; అందువల్లనే ఈ జన్మ అంతా పరుల పాపాలు పారబట్టె వృత్తిలో దించినట్లున్నాడు దేవుడు. వినరాని మాట వినవల్సి వస్తే శివ శివ అని చెవులు మూసుకోమని చెప్పారు పెద్దలు; కాని ఆ పాడు మాటలు చెప్పవల్సి వచ్చినప్పుడు ఏమి చేయాలో నాకు తెలియదు. శివ నామం, విష్ణు నామం లేదా అల్లా తలపు కలగల్సినా అందుకు విరుగుడు జరుగుతుందన్న నమ్మకం కల్గడం లేదు.

చదువుల తల్లి సరస్వతి అని మన విశ్వాసం; చదువు నేర్పే గురువును

**డోలేంద్ర**

దేముడితో సమానంగా భావించడం మన సాంప్రదాయం; తల్లి, తండ్రి, గురువు, దైవం అనేది నానుడి. అంటే దైవం కంటే గురువుకు మొదటి స్థానం ఇచ్చారన్న మాట. అటువంటి గురుదేముడే కీచకుడిగా మారితే, ఆ నీచ కార్యాన్ని పాఠకులకు చెప్పవల్సి వస్తే - మనసు ఎంత బాధ పడుతుందో వూహించండి.

ఎక్కడోమారుమూల పల్లెలో కాదు; దిక్కు మొక్కు లేని ప్రభుత్వ పాఠశాలలో కాదు; ఆలనా పాలనా ఎరుగని అనాథ పిల్లకాదు; నెల్లూరు మహానగరంలో జరిగింది ఈ పాపం.

ఆ పాఠశాల పేరు చెప్పడం పెద్ద కష్టం కాదు; కాని అది బయటపెడితే అందులో చదివే ప్రతి ఆడ పిల్ల పట్ల సమాజంలో అనుమాన బీజాలు రేకెత్తుతాయన్న భయంతో పేరు లేకుండా వ్రాస్తున్నాను. స్కూలుకు పెద్ద పేరు వుంది; ఫీజులు దండిగానే గుంజుతున్నారు; దాని యజమానే దానికి ప్రిన్సిపల్ కూడా; ఆయనకు టౌన్లో గౌరవ ప్రతిష్టలు వున్నాయి; పాఠశాల యజమానుల సంఘంలోను ఆయనకు ఒక పదవి వుంది. ఇన్ని వున్నా బుద్ధి మాత్రం పరమ నీచం.

తన బడిలో చదివే ఒక పదవ తరగతి బాలిక పట్ల ఆయనకు మోజు కల్గిందట. దానితో ఆ అమ్మాయికి ప్రత్యేకంగా పాఠాలు చెప్పే నెపంతో స్కూలు సమయం తర్వాత కూడా తన గదిలో కూర్చో పెట్టుకునే వాడట. అక్కడే వికారపు చేష్టలు చేసేవాడట. కాని పసి వయస్సు కాబట్టి ఆ అమ్మాయి ఆ కీచకుడి దుర్బుద్ధి గమనించి జాగ్రత్త పడలేక పోయింది. పదవ తరగతి పరీక్షలు పూర్తి కాగానే, ఆ అమ్మాయిని తీసుకుని బెంగుళూరు వెళ్లాడట. స్కూలు తరఫున విహార యాత్రకు పిల్లలందరితో కల్పి తీసుకవెళ్తున్నానని ఆ బాలిక తల్లితండ్రులను నమ్మించాడట. బెంగుళూరు నగరంలోని ఒక హోటల్‌లో ఆ బాలికను మానభంగం చేశాడు ఆ పశువు. ఐదు రోజుల పాటు తన కామం తీర్చుకుని, ఆ సంగతి ఇంట్లో చెప్తే చంపేస్తానని భయపెట్టి తిరిగి నెల్లూరుకు తీసుక వచ్చాడట.

అయితే ఆ నీచుడి సతీమణికి తన పతిదేముడి వికృత కామలీలలు బాగా తెల్సునట. దానితో ఆమె ఈ బాలిక బెంగుళూరు పయనం వార్త తెలియగానే విషయం పసికట్టి, వారి తల్లితండ్రులకు ఉప్పందించింది. మొగుడ్ని నేరుగా ప్రశ్నించడానికి భయపడి, రహస్యంగా సమాచారం అందించినట్లున్నారామె. దానితో ఆ బాలిక తల్లితండ్రులు పట్టణ ఆరవ టౌన్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ తతంగం జరిగేటప్పటికి ఈ కీచక ప్రిన్సిపల్ తిరిగి వచ్చేశాడు.

అయితే పోలీసు అతడి పట్ల కఠినంగా వ్యవహరించవల్సింది పోనిచ్చి, పంచాయతీ పెట్టింది. బాలిక తల్లితండ్రులు, ఈ కీచకుడ్ని కూర్చోబెట్టి శీల హరణానికి నాలుగు లక్షల యాభై వేల రూపాయల పరిహారం చెల్లించవల్సిందిగా తీర్పు చెప్పారట పోలీసు దొరలు. పోలీసు చర్యను పూర్తిగా తప్పు పట్టలేము. దీనిపై కేసుపెట్టి, అరెస్టు వంటివి జరిపితే ప్రిన్సిపల్‌కు బుద్ధి రావచ్చునేమో కాని, ఆ బాలిక జీవితం నాశనమై పోతుంది. పదిహేనేళ్లు కూడా నిండని పసి వయస్సులో వున్న ఆ నిర్భాగ్యురాలి పట్ల సమాజం ఎంత క్రూరంగా వ్యవహరిస్తుందో వూహించుకుంటే కేసు పెట్టక పోవడం తప్పు

తరువాయి 7వ పేజీలో

# కులాల రొచ్చులో తెలంగాణా చిచ్చు

ప్రత్యేక తెలంగాణా ఉద్యమంలో అప్పుడే లుకలుకలు ప్రారంభమైనాయి. కరీంనగర్ సభ దిగ్విజయం కావడంతో మహోద్భుత రూపం దాల్చిన ఈ ఉద్యమం కులాల రొచ్చులో కూరుకపోతున్నది. ఉద్యమానికి మొదటగా శంఖువూదిన మాజీ డిప్యూటీ స్పీకర్ చంద్రశేఖరరావు వెలమ దొర. తెలంగాణా జిల్లాలో వెలమ దొరలపట్ల వెనుక బడిన కులాల వారిలో సదాభిప్రాయం లేదు. వీరి కర్ర పెత్తనం ఇతర అగ్ర కులాల వారికి కూడా సహ్యం కాదు. రాయలసీమ వలెనే ఇక్కడ కూడా తమకు పెత్తనం కావాలని రెడ్డి కులస్తుల కోరిక. చంద్రశేఖర రావు రోజు రోజుకి బలపడి పోవడం, నియంత వలె నిర్ణయాలు తీసుకోవడం, మొత్తం ఉద్యమానికి కర్త, కర్మ, క్రియ తానేనన్నట్లు వ్యవహరించడం రెడ్డి కులస్తులకు ఆగ్రహం తెప్పిస్తున్నది. దానితో వారు మెల్ల మెల్లగా చంద్రశేఖరరావుకు దూరం జరిగి పోతున్నారు. కాంగ్రెస్ జెండా క్రింద విడిగా వుద్యమం నడపడానికి పూనుకొంటున్నారు. కేంద్ర నాయకత్వం ఇంకా అంగీకారం తెల్పక పోయినప్పటికి కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రత్యేక తెలంగాణా సభలు జరిగి పోతున్నాయి. పలుమార్లు ప్రజా గర్జన కూడా నిర్వహించారు. చంద్రశేఖర రావు జరిపే సభల వలె ఇవి జన సముద్రాల వలె కన్పడక పోయినా - స్పందన మాత్రం ఎంతో కొంత కన్పడుతున్నది. తాను ఎక్కడ సభ పెట్టినా దిగ్విజయం కావడం, దారి పొడుగునా ప్రజలు స్వాగతం పలకడం చూసి చంద్రశేఖర రావు గాలిలో విహరిస్తున్నాడు. తెలంగాణా వీర కిశోరంగా తాను చరిత్రలో నిల్చిపోయే అవకాశం కల్గిందనే భ్రమలో వున్నాడు. ప్రత్యేక రాష్ట్రం వచ్చినా, రాకపోయినా తన నాయకత్వం అంతస్థు పెరిగిపోతున్నాదని ఆయన ఆశ. దాన్ని సహించే పరిస్థితిలో తతిమా కుల పెద్దలు లేరు. అందువల్లనే వుద్యమంలో లుకలుకలు సృష్టింపబడు తున్నాయి. ఆయనకు, కాంగ్రెస్ వుద్యమ కారులకు దూరం పెరిగి పోతున్నది. ఒకరి మీద మరొకరు విమర్శలు చేసు కుంటున్నారు. ఈ పరిణామం ముఖ్య మంత్రికి మహదానందం కల్గిస్తున్నది. వీరు వీరు తన్నుకుని వుద్యమం నీరుగారి పోవడం కంటే కావల్సింది ఏమి వుంది చంద్రబాబుకు. పంచాయతీ ఎన్నికల లోపలే వీరు తన్నుకుని, తలకు పోసుకోవాలని ఆయన వెయ్యి దేముళ్లకు మొక్కుతున్నారు.



## ప్రజలంటే

మొదటి పేజీ తరువాయి

లేదని దబాయించి, చదువుకోవడానికి తమ దగ్గర డబ్బు లేదని వారు అనగానే, వారికి మాత్రం ప్రభుత్వ ఖర్చుతో చదువు చెప్పించమని కలెక్టర్లకు సూచన చేసి వచ్చేశాడు ముఖ్యమంత్రి. తన కార్యక్రమాల పట్ల, తన ప్రభుత్వం పట్ల ఆయనకే ఎంతటి పరిహాసమో ఈ ప్రహసనాలు చూసి తెల్సుకోవచ్చు. ముఖ్యమంత్రి అంటే ప్రభుత్వ అధిపతి. ప్రభుత్వాన్ని నడిపే వాడు మొత్తం రాష్ట్రానికి సంబంధించిన విధాన నిర్ణయాలు చేయాలి తప్ప ఒకరిద్దరి వ్యక్తిగత సమస్యలు తీర్చడానికి హెలికాప్టర్లో రాష్ట్ర పర్యటన చేయవల్సిన అవసరం ఏమిటి? పేదరికం కారణంగా పిల్లలు బడి మానేస్తున్నారన్న నిజం తనకు తన పర్యటనలలో అర్థమైతే, అది తనకు బాధ కల్గిస్తే, దాన్ని సరిదిద్దాలన్న తలంపు తనకు కల్గితే - ముఖ్యమంత్రి చేయవల్సిన పని - డబ్బు లేక బడి మానేస్తున్నారన్న పిల్లలందరూ బడికి వెళ్లగల్గే ఏర్పాటు చేస్తు ప్రభుత్వ పరంగా ఒక కార్యక్రమం రూపొందించడం; దానికి నిధులు యంత్రాంగం ఏర్పర్చడం. కనీసం తాను హాజరైన సభలో వున్న పిల్లలందరికి కలెక్టర్ చదువు చెప్పిస్తాడని ప్రకటించి వుండినా బాగుండేది. కాని తాను దగ్గరకు పిల్చిన పిల్లవాడి గురించి మాత్రమే మాట్లాడి వెళ్లడం అంటే - చిత్తశుద్ధితో చేసే పని అనుకోగలమా?

ముఖ్యమంత్రికే చిత్తశుద్ధి లేనప్పుడు తతిమా ప్రభుత్వ యంత్రాంగానికి ఎక్కడ నుంచి వస్తుంది ఆసక్తి. అందువల్లనే ఈ జన్మభూమి ఇంతగా పరిహాసాల పాలైంది.

గత జన్మభూమి కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యంతో రోడ్లు, బడులు, కాలువల నిర్మాణం చేపట్టడానికి నిధులు కేటాయించేవారు. కాని శాసనసభ ఎన్నికలు ముగిసిన తర్వాత ఆ మాటే ఎత్తడం లేదు ముఖ్యమంత్రి. ఎవరైనా పని చేపట్టాలంటే సగం నిధి బ్యాంకులో డిపాజిట్ చేస్తే, అప్పుడు తతిమా సగం సంగతి ఆలోచిస్తామని చెప్తున్నది ప్రభుత్వం. ప్రభుత్వ పరంగా ప్రజల కోసం జరిగే పనులలో పాలు పంచుకోవాలనే వుద్దేశ్యం నిజంగా కల్గిన వారు కూడా సగం డబ్బు డిపాజిట్ చేయడం వీలుకాని పని. ఇన్‌కంటాక్స్ భయంతో ఎవరూ అందుకు పూనుకోరు. చంద్రబాబుకు కావాల్సింది కూడా అదే. ఎవరూ ముందుకు రాకుంటే ప్రభుత్వం కూడా ఖర్చు పెట్టనవసరం లేదు కదా? గతంలో జన్మభూమి పథకం క్రింద తెలుగుదేశం నేతలు, కాంట్రాక్టర్లు బాగుపడింది నిజం. తమ వాటా డబ్బు లేకుండానే, పని విలువ కంటే రెట్టింపుగా ఎస్టిమేషన్లు పెంచి, తమ వాటా అందులో సర్దుబాటు కావడంతో పాటు, లాభం కూడా మిగిలేటట్లు వ్యవహరించారు తెలుగు నేతలు. ఆ అవినీతిని నివారించడానికి ఈ డిపాజిట్ పద్ధతి పెట్టామని చెప్తున్నాడు చంద్రబాబు. అది పచ్చి అబద్ధం. నిజం చెప్పాలంటే మోసం.

ప్రజలు భాగస్వామ్యం వహించే పరిస్థితి కల్పించకుండా, కేవలం తెలుగుదేశం నేతలు ఉపన్యాసాలు దంచడానికి జన్మభూమి కార్యక్రమం నిర్వహించడం అవసరమా? అందుకు ఇంత ప్రభుత్వ ధనం దుబారా చేయడం న్యాయమా? *

శుభాకాంక్షలు

ఆక్వా రైతుల సేవే ధ్యేయంగా

జూన్ 2వ తేది ప్రారంభింపబడిన

G.R.S. హేచరీస్

16-1594, రామ్మూర్తినగర్, నెల్లూరు. ఫోన్ : 333038 :: హేచరీ: మైపాడు. ఫోన్ : 98491-60469

దినదిన ప్రవర్థమానం కావాలని,
హేచరీల రంగంలో అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్షిస్తూ, మిత్రులు

శ్రీ బండి రామ్మోహన రెడ్డి
శ్రీ బిజ్జవేముల రమణా రెడ్డి
శ్రీ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి
శ్రీ బండి గోపాల్ రెడ్డి
శ్రీ వేమిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి

గార్లకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

బి. సుధాకర్ రెడ్డి
సీడ్ - నాప్‌లే సప్లయర్
Cell : 98481 70366



శ్రీ వెంగమాంబ పేరంటాలు దేవస్థానము

నల్లవాడ, దుత్తలూరు మండలం, నెల్లూరు జిల్లా

ఉత్సవములు

| | | |
|---|---|---|
| 10.6.2001 | ఆదివారం | నిలుపు |
| 11.6.2001 | సోమవారం | ఉత్సవము |
| 12.6.2001 | మంగళవారం | ఉత్సవము |
| 13.6.2001 | బుధవారం | పసుపు, కుంకుమ ఉత్సవములు, ఊరేగింపు, భజనలు, పాటకచ్చేరి, డ్రామాలు, మ్యూజికల్ డ్యాన్స్ |
| 14.6.2001 | గురువారం | పొంగళ్లు, బండ్లు తిరుగుట, ఎడ్ల పందెపు బండలాగుట |

ధర్మకర్తలు

తుమ్మల సురేష్
వేమూరు ముసలయ్య
పచ్చవ తిరుపతినాయుడు
పచ్చవ వెంగయ్య
పచ్చవ వెంకటేశ్వర్లు
పచ్చవ వెంగయ్య

తుమ్మల వెంగయ్య చౌదరి
వ్యవస్థాపక వార్షిక ప్రధాన ధర్మకర్త

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Ph: 0861-327354, Offset Printing at Zaminryot Press, Nellore.